# మాదిరి ప్రశ్నాపత్రం

**B.A./B.Com./B.Sc. (Three Year) Degree Examination**

**First Year, FIRST SEMESTER**

**Part – I : TELUGU**

**GENERAL TELUGU**

**Time : 3 Hours]** **[Max. Marks : 75**

I. **క్రింది వానిలో ఒక దానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **(8 మా)**

అ) బహుధనధాన్యసంగ్రహము బాణశరాసనయోధవీరసం
గ్రహము నిరంతరాంతరుదకంబులు ఘాసరసేంధనౌఘసం
గ్రహము ననేకయంత్రములుఁ గల్గి యసాధ్యము లై ద్విషద్భయా
వహు లగుచుండ నొప్పునె భవత్పరిరక్ష్యము లైన దుర్గముల్.

ఆ) ఆరూఢప్రతిమానవిక్రమకళాహంకారతేజోనిధిన్
శ్రీరామున్ సుగుణాభిరాముఁ దెగడన్ జేకొన్న నిన్నాజిలో
దారన్ దొంగిలి తంచు నిష్ఠురగతిన్ దండించి ఖండింప ము
న్నీ రెట్లైనను దాఁటివచ్చు నలుకన్ నేఁడెల్లి శాంతింపుమా.

II. **క్రింది వానిలో ఒక పద్యాన్ని పాద భంగం లేకుండా పూరించండి.** **(3 మా)**

అ) జలజభవాండమంతయును .......... సంహరించెదన్

ఆ) రాజగృహంబుకంటె ......................... చేయగన్

III. **క్రింది వానిలో నాల్గింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.** **(4 × 3 = 12 మా)**

అ) వార్తయందు జగము వర్తిల్లుచున్నది.

ఆ) పట్టి తెచ్చెద వడి నన్ను బనుపుదేవ!

ఇ) కలుము లెడరైన నేమియు నిలువవు

ఈ) బ్రతికితిమి మీ కరుణన్

ఉ) కీర్తియొక్కటి భువి ఖిలముగాకుండు

ఊ) దానవులను గెలువ నరుల తరమే జగతిన్

IV. **క్రింది వానిలో నాల్గింటికి సంగ్రహ సమాధానాలు వ్రాయండి.** **(4 × 3 = 12 మా)**

అ) ఉద్యోగులపట్ల రాజు వ్యవహరించవలసిన తీరును తెలపండి.

ఆ) దక్షుని కోసం వెదకుచూ ప్రమథనాథులు చేసిన పనులేవి?

ఇ) ధౌమ్యుడు పాండవులకు ధర్మోపదేశం ఎందుకు చేశాడు?

ఈ) బాలచంద్రుని చూచి నలగామరాజు సైన్యము భయపడిన విధమెట్టిది?

ఉ) తనను నిందించిన సీతను రావణుడు బెదిరించిన విధమెట్టిది?

ఊ) త్రిజట తన స్వప్నాన్ని గురించి తోటి కావలి కత్తెలతో ఏమని చెప్పింది?

V. **క్రింది వానిలో మూడింటికి వ్యాసరూప సమాధానాలు వ్రాయండి.** **(3 × 8 = 24 మా)**

అ) నారదుడు ధర్మరాజునకు చెప్పిన రాజనీతికి సంగ్రహంగా తెలపండి.

ఆ) దక్షయజ్ఞం పాఠ్యభాగ కథను వ్రాయండి.

ఇ) ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి.

ఈ) పలనాటి యుద్ధంలో బాలచంద్రుని యుద్ధకౌశలాన్ని వర్ణించండి.

ఉ) రావణుడు మదనాతురుడై సీతతో పలికిన మాటలేవి?

ఊ) 'సీతారావణ సంవాదం' ఆధారంగా మొల్ల కవితా రీతులనెన్నునది.

VI. క్రింది వానిలో నాల్గింటిని విడదీసి, సంధి కార్యములు తెల్పండి. (4 × 1 = 4 మా)

1. ధర్మార్థములు
2. వాగువోలె
3. సమరోర్వి
4. ఎమ్మెయి
5. అత్యుగ్రము
6. అట్లుండు

VII. క్రింది వానిలో నాల్గింటికి విగ్రహవాక్యములు వ్రాసి, ఏ సమాసములో తెలపండి. (4 × 1 = 4 మా)

1. సాధుజనులు
2. కోపానలము
3. అనేకము
4. మానావమానములు
5. దశ శిరములు
6. పుణ్యాత్ములు

VIII. **వాలి వివిధాస్త్ర విద్యా**
**జ్వాలల వెలుగొందు పాండవ జ్వలనం బా**
**భీలత మండం దొడరిన**
**గాల విరోధంబు మఱచి కార్యము దప్పున్** 4 మా.

పై పద్యమునందలి అలంకారమును గుర్తించి, లక్ష్య లక్షణ సమన్వయము చేయండి.

(లేదా)

అర్థాంతరన్యాసాలంకార లక్షణాన్ని సోదాహరణముగా వివరించండి.

IX. **"కాలసమేతులై భువనకంపముగా గణనాథుపాలికిన్"** 4 మా.

గురులఘు నిర్దేశపూర్వకముగా గణ విభజన చేసి యతిని గుర్తించి ఏ పద్యపాదమో తెలుపునది.

(లేదా)

ఆటవెలది పద్య లక్షణములను తెల్పి, ఉదాహరణముతో సమన్వయించండి.